క్లుప్తంగా

సరుకు ఖాళీ.. షాప్ సీజ్!



టేకుమట్ల: మండల కేంద్రంలోని లక్ష్మీనరసింహ వైన్ షాప్‌లో ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధంగా మద్యాన్ని ఎక్కువ ధరకు విక్రయిస్తున్నారనే సమాచారంతో ఎక్సైజ్ డీఎస్పీ వెంకటరాంరెడ్డి ఈ నెల 12న ఆకస్మిక తనిఖీలు నిర్వహించి రెడ్ హ్యాండెడ్‌గా పట్టుకుని రూ.3లక్షల జరిమానా విధించారు. కాగా షాప్ సీజ్ చేసేందుకు మంగళవారం సాయంత్రం వైన్‌షాప్ ఆదేశాలను జారీ చేశారు. కాగా రాష్ట్ర ఎక్సైజ్ అధికారుల తనిఖీ నుంచి, సీజ్ చేసేందుకు రెండు రోజుల గడువు ఉండడంతో వైన్‌షాప్ నిర్వాహకులు షాప్‌లో ఉన్న స్టాక్ ఖాళీ చేయడంతో పేరుకే షాప్ సీజ్ చేసినట్లుగా పలువురు ఆరోపిస్తున్నారు. మండలంలోని వెలిశాలలో గల లక్ష్మీనరసింహ వైన్‌షాప్‌ను జిల్లా ఎక్సైజ్ అధికారుల అండదండలతో టేకుమట్ల మండల కేంద్రానికి తరలించి మద్యాన్ని అధిక ధరలతో బెల్ట్‌షాపులకు విక్రయిస్తూ సొమ్ముచేసుకుంటున్నారని స్థానికులు వాపోతున్నారు. టేకుమట్ల, వెలిశాల వైన్‌షాపులు సిండికేట్‌గా మారి మద్యం ప్రియుల జేబులకు చిల్లుపెడుతున్నారని పలువురు మండిపడుతున్నారు.

వ్యక్తి ఆత్మహత్య

కాటారం: ఆర్థిక ఇబ్బందులతో మద్యానికి బానిసై జీవితంపై విరక్తి చెందిన వ్యక్తి పురుగుల మందు తాగి ఆత్మహత్యకు పాల్పడిన సంఘటన కాటారం మండలం మద్దులపల్లిలో బుధవారం చోటు చేసుకొంది. ఎస్సై శ్రీనివాస్ తెలిపిన వివరాల ప్రకారం మద్దులపల్లికి చెందిన పిట్టల మల్లేశ్(40) కుమారుడు జోషిఫ్ రోడ్డు ప్రమాదానికి గురికాగా ఆస్పత్రిలో చికిత్స పొందుతున్నాడు. వైద్య ఖర్చుల నిమిత్తం అధికంగా డబ్బులు ఖర్చు అవుతుండటంతో మల్లేశ్ ఆర్థికంగా చితికిపోయాడు. ఆర్థిక ఇబ్బందులు అధికమవడంతో మల్లేశ్ మద్యానికి బానిసయ్యాడు. ఇదే క్రమంలో జీవితంపై విరక్తి చెందిన మల్లేశ్ ఇంటి సమీపంలో పురుగుల మందు తాగాడు. గమనించిన కుటుంబ సభ్యులు 108 అంబులెన్స్‌లో చికిత్స నిమిత్తం మహదేవపూర్ సామాజిక ఆస్పత్రికి తరలించారు. చికిత్స పొందుతూ మృతి చెందినట్లు ఎస్సై తెలిపారు. మృతుడి భార్య లక్ష్మి ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై వివరించారు.

ఎమ్మార్పీకి విక్రయించాలి

ములుగు: ప్రభుత్వ నిబంధనల మేరకు ఎక్సైజ్ యాక్ట్ ప్రకారం ఎమ్మార్పీ ధరలకే మద్యం విక్రయించాలని ఎక్సైజ్ సీఐ సుధీర్ ఆదేశించారు. జిల్లా కేంద్రంలో బండారుపల్లి రోడ్డులోని శ్రీ గట్టమ్మ వైన్స్‌ను బుధవారం సీఐ ఆకస్మికంగా తనిఖీ చేశారు. స్టాక్ రిజిస్టర్, అమ్మకాల వివరాలను పరిశీలించారు. మైనర్లకు మద్యం విక్రయిస్తే శాఖపరంగా కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. నిబంధనలను అతిక్రమిస్తే అనుమతులు రద్దు చేస్తామని అన్నారు. ఎలాంటి సమస్య ఉన్నా ప్రజలు ఎక్సైజ్ అధికారులకు ఫిర్యాదు చేయవచ్చని అన్నారు.

వినియోగదారుల చట్టాలపై అవగాహన

ములుగు: ప్రతి ఒక్కరూ వినియోగదారుల చట్టాలపై అవగాహన కలిగి ఉండాలని ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ రజినీలత సూచించారు. ఈ మేరకు బుధవారం కళాశాలలో కామర్స్ విభాగం, విని యోగదారుల క్లబ్ ఆధ్వర్యంలో నిర్వహించిన ప్రపంచ వినియోగదారుల దినోత్సవానికి రజినీలత ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. విద్యార్థి దశ నుంచి హక్కులను తెలుసుకోవాలని అన్నారు. కళాశాల ప్రిన్సిపాల్ రమేష్‌చంద్ర, అకాడమిక్ కో ఆర్డినేటర్ వెంకన్న, కామర్స్ అధ్యాపకులు ఎండీ యాకూబ్, డాక్టర్ ఉమాదేవి, ఎన్ఎస్ఎస్ కో ఆర్డినేటర్ సమ్మయ్య, మహేందర్, తేజోలత, విజిత, శంకర్, అనిల్‌కుమార్, శ్రీను, చేరాలు పాల్గొన్నారు.

ప్రారంభమైన ఇంటర్ పరీక్షలు


కాటారం: పరీక్షకు హాజరైన విద్యార్థులు


చిట్యాల: పరీక్ష కేంద్రానికి వస్తున్న విద్యార్థులు

కాటారం: ఇంటర్మీడియట్ పరీక్షలు మండలంలో బుధవారం ప్రారంభమయ్యాయి. మొదటి రోజులో భాగంగా ఇంటర్మీడియట్ ప్రథమ సంవత్సరం విద్యార్థులు తెలుగు పరీక్ష రాశారు. కాటారం మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల పరీక్ష కేంద్రంలో 176 మందికి 161, గిరిజన గురుకుల బాలుర కళాశాల పరీక్ష కేంద్రంలో 186 మందికి 173, గంగారం మోడల్ కళాశాల పరీక్ష కేంద్రంలో 212 మందికి 193 మంది విద్యార్థులు పరీక్షకు హాజరైనట్లు ఆయా పరీక్షా కేంద్రాల చీఫ్ సూపరింటెండెంట్లు నరేందర్, రాజేందర్, మధు తెలిపారు. నిమిషం ఆలస్యం కూడా నో ఎంట్రీ నిబంధన అమల్లో ఉండటంతో విద్యార్థులు గంట ముందే పరీక్షా కేంద్రాలకు చేరుకున్నారు. ఇన్విజిలేటర్లు విద్యార్థులను క్షుణ్ణంగా తనిఖీ చేసి పరీక్షా కేంద్రాల్లోకి అనుమతించారు. కేంద్రాల వద్ద 144 సెక్షన్ అమల్లో ఉండటంతో ఇతరులు ఎవరు కేంద్రాల వద్ద ఉండకుండా పోలీసులు బందోబస్తు నిర్వహించారు. పరీక్షా కేంద్రాలను ఎస్సై శ్రీనివాస్, జిల్లా పరీక్షల కమిటి సభ్యుడు ప్రసాద్ తనిఖీ చేశారు. పరీక్ష నిర్వహణ తీరు, సౌకర్యాలను పరిశీలించారు. విద్యార్థులు ప్రశాంతంగా పరీక్షలు రాయాలని సూచించారు.

చిట్యాల: మండలంలో ఇంటర్మీడియట్ మొదటి సంవత్సరం వార్షిక పరీక్షలు బుధవారం రెండు పరీక్షల కేంద్రాలలో ప్రారంభమయ్యాయి. ఇంటర్ మొదటి సంవత్సరం తెలుగు పరీక్ష రాసేందుకు మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో 270 మంది విద్యార్థులకుగాను 263 మంది, ఒకేషనల్ కోర్సులలో 60 మంది విద్యార్థులు గాను 54 మంది విద్యార్థులు హాజరైనట్లు పరీక్షల చీఫ్ సూపరింటెండెంట్ రాజ్‌కుమార్ తెలిపారు. ఆదర్శ కళాశాలలో 285 మంది విద్యార్థులుగాను 275 మంది హాజరైనట్లు పరీక్షల చీఫ్ సూపరింటెండెంట్ రాకేష్ తెలిపారు. పరీక్ష కేంద్రాల వద్ద అవాంఛనీయ ఘటనలు జరగకుండా ఎస్సై కృష్ణప్రసాద్ ఆధ్వర్యంలో పోలీసులు బందోబస్తు నిర్వహించారు.

కంటి పరీక్షలు చేయించుకోవాలి


భూపాలపల్లి రూరల్: కంటివెలుగు శిబిరాన్ని ప్రారంభిస్తున్న సర్పంచ్ స్వామి

మహాముత్తారం: ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన కంటి వెలుగు కార్యక్రమాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని సర్పంచ్ ముక్కెర నవీన్‌గౌడ్ అన్నారు. బుధవారం మండలంలోని కొర్లకుంట గ్రామంలో కంటి వెలుగు కార్యక్రమాన్ని ఆయన ప్రారంభించి మాట్లాడారు. 18 సంవత్సరాలు నిండిన ప్రతి ఒక్కరూ వైద్య పరీక్షలు నిర్వహించుకోవాలని సూచించారు. గ్రామంలోని 128 మందికి వైద్య పరీక్షలు నిర్వహించినట్లు వైద్యాధికారి బండి శ్రీనివాస్ తెలిపారు. ఉప సర్పంచ్ ఆలోత్ తిరుపతి, గ్రామ కార్యదర్శి బాబు, డాక్టర్ బండి శ్రీనివాస్, ఏఎస్ఎంలు ఉన్నారు.


మహాముత్తారం: కొర్లకుంటలో..

భూపాలపల్లి రూరల్: రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన కంటి వెలుగు కార్యక్రమాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని సర్పంచ్ తాళ్లపల్లి స్వామి అన్నారు బుధవారం మండలంలోని వజినపల్లి గ్రామంలో కంటి వెలుగు కార్యక్రమాన్ని సర్పంచ్ స్వామి ప్రారంభించి మాట్లాడారు. ఈ కార్యక్రమంలో వైద్యులు డాక్టర్ కార్తీక్, సీహెచ్ ఓనపాకల రాజయ్య, భరత్ స్వరూప ఆదిలక్ష్మి ఆశ వర్కర్లు పంచాయతీ కార్యదర్శులు కల్యాణి పాల్గొన్నారు.

నిధులు కేటాయించాలి


దివాకరాకు వినతిపత్రం ఇస్తున్న నాయకులు

మల్హర్: మండలంలోని వల్లెకుంట, పెద్దతూండ్ల, అడ్వాలపల్లి గ్రామాల అభివృద్ధికి నిధులు కేటాయించాలని జిల్లా కేంద్రంలో అడిషనల్ కలెక్టర్ దివాకరాకు బీఆర్ఎస్ రాష్ట్ర నాయకుడు జక్కు రాకేష్‌తో కలిసి మండల నాయకులు బుధవారం వినతిపత్రం సమర్పించారు. గ్రామాల్లో మెంటల్, సీసీ రోడ్లకు నిధులు కేటాయించాలని వినతి పత్రంలో పేర్కొనట్లు వారు వెల్లడించారు. యూత్ జిల్లా నాయకుడు ఆజ్మీర బాలాజీ, నాయకులు నాగేశ్వర్‌రావు, శ్రీశైలం, వంశీ తదితరులు పాల్గొన్నారు.

పనులు త్వరగా పూర్తి చేయండి

మహదేవపూర్: క్రీడామైదనంలో మిగిలిన పనులను త్వరగా పూర్తి చేయాలని ఎంపీడీఓ రవీంద్రనాథ్ తెలిపారు. మండలంలోని పెద్దంపేట గ్రామపంచాయతీలో గల క్రీడాప్రాంగణాన్ని ఎంపీడీఓ బుధవారం తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. మూడు రోజుల్లోగా పనులు పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తేవాలని పంచాయతీ కార్యదర్శికి, సర్పంచ్‌కు సూచించారు. అనంతరం మండల ప్రజా పరిషత్ కార్యాలయం మహదేవపూర్‌లో ఎంపీపీ రాణీబాయి అధ్యక్షతన జరిగిన సమీక్ష సమావేశంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. ప్రతిరోజు ఉపాధి హామీ పథకం కింద 100 మంది కూలీలు పనులలో పాల్గొనే విధంగా చూడాలన్నారు. ఈ సమావేశంలో ఉపాధిహామీ ఏపీఓ రమేష్, సాంకేతిక సహాయకులు, పంచాయతీ కార్యదర్శులు, ఫీల్డ్ అసిస్టెంట్లు తదితరులు పాల్గొన్నారు.


క్రీడామైదానాన్ని పరిశీలిస్తున్న ఎంపీడీఓ

కమిటీ ఎన్నిక


నియామక పత్రం అందజేస్తున్న నాయకులు

మహదేవపూర్: మండలంలోని బ్రాహ్మణపల్లి గ్రామంలో ఎమ్మార్పీఎస్ గ్రామ శాఖ కమిటీని మండల కన్వీనర్ బెల్లంపల్లి సురేష్ మాదిగ ఆధ్వర్యంలో బుధవారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా అంబాల వెంకటేష్, ఉపాధ్యక్షుడిగా అంబాల పూర్ణచందర్, కార్యదర్శిగా ఎనగందుల మహేందర్, ప్రధాన కార్యదర్శిగా అంబాల సంతోష్, కోశాధికారిగా పేట శ్రీనివాస్‌లను నియమించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ నాయకులు మంథన రవితేజ, కొలుగూరి శ్రీకాంత్, తదితరులు పాల్గొన్నారు.

పరామర్శ


పరామర్శిస్తున్న సునీల్‌రెడ్డి

మహాముత్తారం: మండలంలోని మాదారం గ్రామానికి చెందిన పంతకాని సూర్యనారాయణ అనే పాత్రికేయుడు పది రోజుల క్రితం రోడ్డు ప్రమాదంలో గాయపడ్డాడు. శస్త్ర చికిత్స అనంతరం బుధవారం బీజేపీ రాష్ట్ర నాయకులు చందుపట్ల సునీల్‌రెడ్డి సూర్యనారాయణను పరామర్శించి ఆర్థిక సాయం అందజేశారు. నాయకులు పూర్ణచందర్, మహేష్, సుమన్, రవీందర్, విగ్నేష్ తదితరులు ఉన్నారు.

సీఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణీ


చెక్కు అందజేస్తున్న జెడ్పీటీసీ

చిట్యాల: మండలంలోని కైలాపూర్, తిరుమలపూర్, గుంటూరుపల్లి గ్రామాల్లోని లబ్ధిదారులకు సీఎంఆర్ఎఫ్ చెక్కులను జెడ్పీటీసీ గొర్రె సాగర్ ఇంటింటికీ వెళ్లి పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. పేద ప్రజలు ఆరోగ్యంగా ఉండటమే సీఎం కేసీఆర్ ధ్యేయమని, నిరుపేదలకు ఆర్థిక భారం కాకుండా వైద్యానికి అయ్యే ఖర్చులను అందిస్తున్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు అరెపల్లి మల్లయ్య, నాయకులు చింతల సుమన్, పువ్వాటి వెంకన్న, చేరాల సదానందం, ఆనందం, భానుచందర్, పిట్ట సురేష్, ప్రశాంత్‌రెడ్డితో పాటు తదితరులు పాల్గొన్నారు.

పోచమ్మతల్లి విగ్రహ ప్రతిష్ఠాపన


మొక్కులు చెల్లించుకుంటున్న ఎమ్మెల్యే గండ్ర


మొక్కులు చెల్లించుకుంటున్న ఎమ్మెల్సీ సిరికొండ

టేకుమట్ల: మండలంలోని దుబ్యాలలో పోచమ్మతల్లి విగ్రహ ప్రతిష్ఠాపన కార్యక్రమం బుధవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఉదయం నుంచి సాయత్రం వరకు పురోహితుల వేద మంత్రోచ్చరణ మధ్య ప్రత్యేక పూజలను నిర్వహించి ప్రతిష్ఠాపన మహోత్సవాన్ని నిర్వహించారు. అలాగే బలిహరణ అనంతరం భక్తుల భోనాలు సమర్పించి, మొక్కులు చెల్లించారు. ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణారెడ్డి, ఎమ్మెల్సీ సిరికొండ మధుసూదనాచారి, బీజేపీ నియోజకవర్గ ఇన్‌చార్జ్ చందుపట్ల కీర్తిరెడ్డి హాజరై ప్రత్యేక పూజలు నిర్వహించారు. సర్పంచ్, ఎంపీటీసీలు ఉమేందర్‌రావు, అనితాసంపత్‌రావు, వెల్లంపల్లి ఎంపీటీసీ సంగి రవి, ఎంపీపీ రెడ్డి మల్లారెడ్డి, జెడ్పీటీసీ తిరుపతిరెడ్డి, బీఆర్ఎస్ పార్టీ జిల్లా నాయకులు సంపత్, మండల అధ్యక్షుడు రవిగౌడ్, తిరుపతి, చింతలపెల్లి స్వామిరావు, అడగాని రామారావు, నల్లబెల్లి రవీందర్, గునిగంటి మహేందర్, చదువు మధురమహేందర్‌రెడ్డి, గుర్రం నాగరాజు, సంపత్‌రావుతో పాటు తదితరులు పాల్గొన్నారు.

మొక్కల పెంపకం బాధ్యతగా చేపట్టాలి


నర్సరీలో మొక్కలను పరిశీలిస్తున్న ఎంపీడీఓ శంకర్‌నాయక్

కాటారం: గ్రామ పంచాయతీల్లో ఏర్పాటు చేసిన నర్సరీల్లో మొక్కల పెంపకం బాధ్యతతో చేపట్టాలని ఎంపీడీఓ శంకర్‌నాయక్ పంచాయతీ కార్యదర్శులకు, వాచర్లకు సూచించారు. మండలంలోని ఆదివారంపేట, ఒడిపిలవంచ గ్రామపంచాయతీల్లోని నర్సరీలను బుధవారం ఆయన సందర్శించారు. మొక్కల రకాలు, పెంపకం, నిర్వహణ తీరును పరిశీలించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. నర్సరీల్లో గడ్డిని తొలిగించాలని విత్తనాలు మొలకెత్తని బ్యాగుల్లో లోకల్ సీడ్, పూల మొక్కలు నాటాలని ఆదేశించారు. మొక్కలకు ఉదయం, సాయంత్రం నీరు పట్టాలని తెలిపారు. అనంతరం ఆదివారంపేట, పరికిపల్లి, వీరాపూర్ గ్రామాల్లోని అంగన్‌వాడీ కేంద్రాలను ఎంపీడీఓ తనిఖీ చేసి రికార్డులను పరిశీలించారు. మెనూ ప్రకారం చిన్నారులకు భోజనం అందించాలని ప్రభుత్వం ద్వారా సరఫరా అవుతున్న కోడిగుడ్లు, పాలు, బాలామృతం, ఇతర పౌష్టికాహారాన్ని గర్భిణులు, బాలింతలు, చిన్నారులకు క్రమం తప్పకుండా అందించాలని అంగన్‌వాడీ టీచర్లకు సూచించారు. ఎంపీడీఓ వెంట ఏపీఓ వెంకన్న, పంచాయతీ కార్యదర్శులు సతీశ్, అపర్ణ ఉన్నారు.

నాణ్యమైన విద్య అందించాలి


అంగన్‌వాడీ కేంద్రంలో రికార్డులు పరిశీలిస్తున్న ఎంపీపీ సమ్మయ్య

కాటారం: ప్రభుత్వ పాఠశాలల్లో చదువుతున్న విద్యార్థులకు ప్రైవేటు పాఠశాలలకు దీటుగా నాణ్యమైన విద్యను అందించడానికి ఉపాధ్యాయులు కృషి చేయాలని ఎంపీపీ పంతకాని సమ్మయ్య సూచించారు. కాటారం మండలం రేగులగూడెం గ్రామపంచాయతీ పరిధిలోని గోపాలపూర్ ప్రభుత్వ ప్రాథమిక పాఠశాల, అంగన్‌వాడీ కేంద్రాన్ని బుధవారం ఎంపీపీ తనిఖీ చేశారు. పాఠశాల, అంగన్‌వాడీ కేంద్రంలో సౌకర్యాలను పరిశీలించారు. విద్యార్థులు, ఉపాధ్యాయులతో మాట్లాడి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. గత ఆరు నెలలుగా పాఠశాలలో మధ్యాహ్న భోజనం పెట్టడం లేదని విద్యార్థులు ఎంపీపీ దృష్టికి తీసుకొచ్చారు. దీంతో ఎంపీపీ జిల్లా ఉన్నతాధికారులతో ఫోన్ ద్వారా మాట్లాడి సమస్య వెంటనే పరిష్కరించేలా చూడాలని కోరారు. అంగన్‌వాడీ కేంద్రం మరమ్మతు కోసం రూ.2లక్షలు కేటాయిస్తామని ఎంపీపీ హామీ ఇచ్చారు. ఎంపీపీ వెంట పీఆర్ ఏఈఈ అశోక్, పాఠశాల హెచ్ఎం తిరుపతి, అంగన్‌వాడీ టీచర్ శ్రీలత ఉన్నారు.

మావోయిస్టులకు సహకరించొద్దు


గొత్తికోయలతో మాట్లాడుతున్న సీఐ కిరణ్

పలిమెల: మావోయిస్టులకు ఎవరూ సహకరించవద్దని మహదేవ్‌పూర్ సీఐ కిరణ్ అన్నారు. కమ్యూనిటీ కాంటాక్ట్‌లో భాగంగా మంగళవారం మండలంలోని ముకునూరు గొత్తికోయగూడెంలో ఆర్ఐ అపరేషన్స్ సంతోష్, ఎస్సై అరుణ్, సిబ్బందితో కలిసి కార్డన్‌సెర్చ్ నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామంలో ప్రతి ఇంటిని క్షుణ్ణంగా తనిఖీ చేశారు. అనంతరం సీఐ కిరణ్ గ్రామస్తులతో మాట్లాడుతూ.. మావోయిస్టులకు, సంఘ విద్రోహశక్తులైన వారికి గ్రామస్తులు సహాయం అందించవద్దని తెలిపారు. ఎవరైనా అనుమానితులు కనిపిస్తే వెంటనే పోలీసులకు సమాచారం అందించాలన్నారు. అలాగే కంటి వెలుగు కార్యక్రమాన్ని ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలన్నారు. అడవిని నాశనం చేయకూడదని, నాశనం చేస్తే చట్ట పరంగా కఠిన చర్యలు ఉంటాయన్నారు. ఈ కార్యక్రమంలో వారి వెంట స్పెషల్ పార్టీ, సీఆర్‌పీఎఫ్ సిబ్బంది పాల్గొన్నారు.

యువతికి న్యాయం జరిగే వరకు ఆందోళన


మాట్లాడుతున్న రాజయ్య

టేకుమట్ల: ప్రేమ పేరుతో మోసం చేసి, తప్పించుకు తిరుగుతున్న మండల కేంద్రానికి చెందిన బొద్దిరెడ్డి వంశీతో పెళ్లి జరిపించి, యువతికి న్యాయం జరిగే వరకు ఆందోళన కార్యక్రమాలు కొనసాగిస్తామని టీఎస్ ఎమ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షుడు ఎల్కటి రాజయ్య అన్నారు. బుధవారం మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. మొగుళ్లపల్లి మండలం ఆకినపల్లి గ్రామానికి చెందిన ఓ యువతిని మండల కేంద్రానికి చెందిన రెడ్డి సామాజిక వర్గానికి చెందిన బొద్దిరెడ్డి వంశీ ప్రేమ పేరుతో వంచించి, నేడు పెళ్లికి నిరాకరిస్తూ కాదు పొమ్మనడం సరైంది కాదని అన్నారు. సదరు యువతి ఇటీవల వంశీ కోసం అతడి మేనమామ బొల్లు రమణారెడ్డి ఇంటికి రాగా, యువతిని కులం పేరుతో దూషించడంతో పాటు, మానసికంగా హించించి ఆత్మహత్యకు ప్రేరేపించిన వారిని కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు. యువతిని దూషించిన వారిపై ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసు నామోదై నాలుగు రోజులు గడుస్తున్నా ఇప్పటి వరకు వారిపై ఎలాంటి చర్యలు తీసుకోకపోవడంలో పోలీసుల అంతర్యమేంటని ప్రశ్నించారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు రేనుకుంట్ల రాము, ప్రధాన కార్యదర్శి సారయ్య, గోపాల్, సదయ్య, వెంకట్, రాము, తదితరులు పాల్గొన్నారు.

కాన్షీరాం జయంతి వేడుకలు



భూపాలపల్లి రూరల్: కాన్షీరాం చిత్రపటం వద్ద నివాళులర్పిస్తున్న నాయకులు


చిట్యాలలో..



కాటారంలో..

భూపాలపల్లి రూరల్: కాన్షీరాం జయంతిని జిల్లా కేంద్రంలోని అంబేడ్కర్ సెంటర్‌లో దళిత్ శక్తి జిల్లా కన్వీనర్ కొత్తూరి రవీందర్ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా రవీందర్ మాట్లాడుతూ.. ఎస్సీ, ఎస్టీ, బీసీల, మైనార్టీ వర్గాల తరపున పోరాడి ఉత్తర ప్రదేశ్‌లో రాజ్యాధికారాన్ని స్థాపించిన ఒక గొప్ప మహనీయుడన్నారు. నాయకులు రవీందర్, జగన్, కిరణ్, సాంబయ్య, ఓంకార్, రంజిత్ గణేష్ తదితరులు పాల్గొన్నారు.

ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో...

ఎమ్మార్పీఎస్ (టీఎస్) నియోజకవర్గ ఇన్‌చార్జ్ శీలపాక హరీష్ ఆధ్వర్యంలో కాన్షీరాం జయంతి వేడుకలు అంబేడ్కర్ సెంటర్‌లో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సంఘం నాయకులు కొడెపాక సంజీవయ్య, ఓంకార్, దుర్గం బిక్షపతి, పసుల కుమార్ తదితరులు పాల్గొన్నారు.

కాటారం: బహుజన సమాజ్ పార్టీ జాతీయ వ్యవస్థాపక అధ్యక్షుడు కాన్షీరాం జయంతి వేడుకలను బుధవారం మండల కేంద్రంలోని ప్రధాన కూడలిలో బీఎస్పీ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. కాన్షిరాం చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. కేక్ కట్ చేసి స్వీట్లు పంపిణీ చేశారు. అనంతరం బీఎస్పీ జెండా ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో బీఎస్పీ నియోజకవర్గ అధ్యక్షుడు రామిళ్ల రాకేశ్, నియోజకవర్గ ఇన్‌చార్జ్ కందుగుల రాజన్న, జిల్లా ఆర్గనైజింగ్ సెక్రటరీ బొడ్డు రాజ్‌కుమార్, మండల అధ్యక్షుడు బొడ్డు రాజబాబు, నాయకులు కొలుగురి వెంకట్, అహ్మద్‌ఖాన్, రాజు, బీరెల్లి మహేశ్, మెట్టు పురుషోత్తం, పోచయ్య, రవి తదితరులు పాల్గొన్నారు.

చిట్యాల: మండల కేంద్రంలో అంబేడ్కర్ యువజన సంఘం ఆధ్వర్యంలో కాన్షీరాం జయంతిని బుధవారం నిర్వహించారు. అంబేడ్కర్ యువజన సంఘం రాష్ట్ర కమిటీ సభ్యులు పుల్ల మల్లయ్య మాట్లాడుతూ.. నేటి యువత కాన్షీరాంను ఆదర్శంగా తీసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో జన్నే యుగేందర్, పుల్ల ప్రతాప్, గుర్రం రాజేందర్, అల్లకొండ కుమార్, సరిగొమ్ముల రాజేందర్ పాల్గొన్నారు.

మొగుళ్లపల్లి: మండల కేంద్రంలో కాన్షీరాం జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. డీఎస్పీ రాష్ట్ర కమిటీ సభ్యుడు రమేష్, కుమార్, రాజు, శ్రీకృష్ణ, రవికుమార్ పాల్గొన్నారు.

నిధులు మంజూరు చేయాలని వినతి


వినతిపత్రం అందిస్తున్న నాయకులు

చిట్యాల: రాష్ట్ర మైనార్టీ వెల్ఫేర్ మంత్రి కొప్పుల ఈశ్వర్‌ను కో ఆప్షన్ ఫోరం రాష్ట్ర అధ్యక్షుడు మొహమ్మద్ రాజమహమ్మద్, ప్రధాన కార్యదర్శి మొహమ్మద్ మోహిబుద్దీన్, బీఆర్ఎస్ పార్టీ ఉమ్మడి జిల్లా మైనార్టీ శాఖ అధ్యక్షుడు మొహమ్మద్ నయీముద్దీన్ హైదరాబాద్‌లో బుధవారం మర్యాదపూర్వకంగా కలిశారు. నియోజకవర్గంలోని ఏడు మండలాల్లో కాబరస్తాన్, ఈద్గాల ప్రహరీ నిర్మాణానికి నిధులు మంజూరు చేయాలని వినతి పత్రం అందజేశారు. సానుకూలంగా స్పందించిన మంత్రి నియోజకవర్గానికి ఎమ్మెల్యేతో మాట్లాడి తప్పకుండా నిధులు కేటాయిస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో నైన్‌పాక మజీదు సదర్ సాబ్ రాహ్మద్ హైదర్, అక్బర్, అజ్మత్, తదితరులు పాల్గొన్నారు.